# జనరల్ స్టడీస్

## ఇండియన్ ఎకానమీ

### ఆర్థిక సంస్థలు

భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో అన్ని రంగాల అభివృద్ధికి విత్త సహాయాన్ని అందించడమనేది అత్యంత కీలకమైన విషయం. ముఖ్యంగా బ్యాంకింగ్ వ్యవస్థలు రుణం, పరపతి సహాయం అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి రిజర్వ్ బ్యాంక్ నిబంధనలకు అనుగుణంగా అన్ని రంగాల వారికి రుణ సహాయాన్ని అందజేస్తాయి.

★ భారత ప్రభుత్వం లేదా ఆర్‌బీఐ బ్యాంకింగ్ రంగంతోపాటు కొన్ని ప్రత్యేక రంగాల అభివృద్ధికి ఆర్థిక సంస్థలను ఏర్పాటు చేస్తాయి. వ్యవసాయ గ్రామీణాభివృద్ధి, చిన్న పరిశ్రమలు, ఎగుమతులు - దిగుమతులు, గృహ రంగం, పరిశ్రమలు, మహిళలు లాంటి ప్రత్యేక రంగాల అభివృద్ధికి ఈ సంస్థలు పరపతి సదుపాయాన్ని కల్పిస్తాయి. దీంతోపాటు భారత వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి దోహదం చేస్తూ, ఉద్యోగిత, ఉపాధి సౌకర్యాలను అందిస్తాయి.

| ముఖ్యమైన ఆర్థిక సంస్థలు | - | స్థాపన |
|---|---|---|
| ★ ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | – | 1921 |
| ★ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) | – | 1935 ఏప్రిల్ |
| ★ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జాతీయం | – | 1949 జనవరి 1 |
| ★ ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఐఎఫ్‌సీఐ) | – | 1948 |
| ★ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) | – | 1955 జులై 1 |
| ★ యూటీఐని I & II గా విభజించింది | – | 2003 ఫిబ్రవరి |
| ★ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐడీబీఐ) | – | 1964 జులై |
| ★ నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్) | – | 1982 జులై |
| ★ స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సిడ్బీ) | – | 1990 |
| ★ ఇండస్ట్రియల్ రీకన్‌స్ట్రక్షన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐఆర్‌బీఐ) | – | 1985 మార్చి 20 |
| ★ ఎక్స్‌పోర్ట్, ఇంపోర్ట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎగ్జిమ్ బ్యాంక్) | – | 1982 జనవరి 1 |
| ★ నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (ఎన్‌హెచ్‌బీ) | – | 1988 జులై |
| ★ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) | – | 1956 సెప్టెంబరు |
| ★ రీజనల్ రూరల్ బ్యాంక్స్ (ఆర్ఆర్‌బీస్) | – | 1975 అక్టోబరు 2 |
| ★ జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (జీఐసీ) | – | 1972 నవంబరు |
| ★ రిస్క్ క్యాపిటల్ అండ్ టెక్నాలజీ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఆర్‌సీటీఎఫ్‌సీ) | – | 1975 మార్చి |
| ★ టెక్నాలజీ డెవలప్‌మెంట్ అండ్ ఇన్ఫర్మేషన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (టీడీఐసీఐ) | – | 1989 |
| ★ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ | – | 1977 |
| ★ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఐఎల్ఎఫ్ఎస్) | – | 1988 |
| ★ ఇండస్ట్రియల్ క్రెడిట్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఐసీఐసీఐ) | – | 1955 |
| ★ మైక్రో యూనిట్స్ డెవలప్‌మెంట్ అండ్ రీఫైనాన్స్ ఏజెన్సీ (ముద్రా) | – | 2015 – 16 |

| రంగం | శిఖరాగ్ర సంస్థ | స్థాపించిన సంవత్సరం |
| --- | --- | --- |
| గ్రామీణ వ్యవసాయ పరపతి | నాబార్డ్ | 1982 |
| చిన్న పరిశ్రమలు | సిడ్బీ | 1990 |
| గృహ నిర్మాణం | ఎన్‌హెచ్‌బీ | 1988 |
| భారత ద్రవ్య రంగం | ఆర్‌బీఐ | 1935 |
| పారిశ్రామిక విత్తం | ఐడీబీఐ | 1964 |
| ఎగుమతులు, దిగుమతులు | ఎగ్జిమ్ | 1982 |

## మహారత్న కంపెనీలు

'మహారత్న' కంపెనీలు అనే భావన/ హోదా 2009లో ప్రారంభమైంది. ఈ హోదా పొందిన కంపెనీలకు రూ. 5000 కోట్ల పెట్టుబడుల వరకు స్వయం నిర్ణయ అధికారం ఉంటుంది.

**మహారత్న హోదా పొందిన కంపెనీలు 7.**

అవి...

★ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్)

★ కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్)

★ ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ)

★ నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌టీపీసీ)

★ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్)

★ భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్‌ఈఎల్)

★ గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (గెయిల్)

| మహారత్న కంపెనీలు | ఏర్పడిన ప్రదేశం | స్థాపించిన సంవత్సరం |
| --- | --- | --- |
| ఐఓసీఎల్ | దిల్లీ | 1964 |
| సీఐఎల్ | దిల్లీ | 1975 |
| ఓఎన్‌జీసీ | డెహ్రాడూన్ | 1956 |
| సెయిల్ | దిల్లీ | 1954 |
| బీహెచ్‌ఈఎల్ | దిల్లీ | 1964 |
| గెయిల్ | దిల్లీ | 1984 |
| ఎన్‌టీపీసీ | దిల్లీ | 1975 |

## పన్నులు – ప్రారంభించిన సంవత్సరం

★ ఆదాయ పన్ను – తాత్కాలికం: 1860 – 65

– శాశ్వతంగా: 1886 నుంచి

★ కార్పొరేషన్ పన్ను: 1965 – 66

★ సేవా పన్ను: 1994 – 95

★ వడ్డీ పన్ను: 1957 (రద్దు: 1962)

★ MAT: 1996 – 97

★ కేంద్ర ఎక్సైజ్ పన్నులు: 1894

★ సంపద పన్ను: 1957

★ బహుమతి పన్ను: 1953

★ MODVAT: 1986 – 87

**కరెన్సీ, నాణేలు - ముద్రణ కేంద్రాలు**

★ నాణేలు – ముంబయి, కోల్‌కతా, హైదరాబాద్, నోయిడా.

★ ఇండియన్ సెక్యూరిటీ ప్రెస్ – నాసిక్

★ సెక్యూరిటీ ప్రెస్ – హైదరాబాద్

★ బ్యాంక్ నోట్స్ ప్రెస్ – దేవాస్

★ సెక్యూరిటీ పేపర్ – హోషంగాబాద్

★ నిర్మాణంలో ఉన్నవి – మైసూరు, సాల్బోని

**వాణిజ్య బిల్లులు - రకాలు**

★ డిమాండ్ బిల్లులు – డిమాండ్ చేసినప్పుడు చెల్లించాల్సినవి.

★ కాలపరిమితి బిల్లులు – బిల్లులో రాసిన కాలం తర్వాత చెల్లించేవి.

★ వ్యాపార బిల్లులు – వ్యాపార లావాదేవీలకు చెందినవి.

★ ద్రవ్య/ విత్త బిల్లులు – వ్యాపారానికి చెందినవి. వీటిని సర్దుబాటు లేదా క్లియరెన్స్ బిల్లులు అని కూడా అంటారు.

★ దేశీయ బిల్లు – దేశీయ వ్యాపారానికి ద్రవ్యం సమకూర్చేవి.

★ విదేశీ బిల్లులు – అంతర్జాతీయ వ్యాపారానికి పరపతిని సమకూర్చే ఎగుమతి, దిగుమతి బిల్లులు

**భారత మూలధన మార్కెట్**

దేశంలో దీర్ఘకాలానికి మూలధనం / పరపతిని అందించే మార్కెట్‌ను మూలధన మార్కెట్ అంటారు. ఇందులో 4 రకాల వ్యవస్థలు ఉంటాయి. అవి....

1) ప్రభుత్వ సెక్యూరిటీల మార్కెట్

2) పారిశ్రామిక సెక్యూరిటీల మార్కెట్

3) అభివృద్ధి సంస్థలు

4) విత్త మధ్యవర్తిత్వ సంస్థలు

★ ప్రభుత్వ సెక్యూరిటీల మార్కెట్‌ను గిల్ట్ ఎడ్జ్‌డ్ మార్కెట్ అని కూడా అంటారు.

★ పారిశ్రామిక సెక్యూరిటీ మార్కెట్‌లో

1) కొత్త ఇష్యూల మార్కెట్,

2) పాత ఇష్యూల మార్కెట్ (Stock Exchange)

అనే 2 రకాల మార్కెట్లు పని చేస్తాయి.

★ అభివృద్ధి సంస్థలు - ఇందులో ముఖ్యంగా ఐఎఫ్‌సీఐ, ఐడీబీఐ, ఐసీఐసీఐ, యూటీఐ, ఎస్ఐఎఫ్‌సీ మొదలైన సంస్థలు పని చేస్తాయి.

★ విత్త మధ్యవర్తిత్వ సంస్థలు – ఇందులో ప్రధానంగా ఎ) మర్చంట్ బ్యాంకులు, బి) మ్యూచువల్ ఫండ్స్, సి) లీజింగ్ కంపెనీలు, డి) వెంచర్ క్యాపిటల్, ఇ) ఇతర సంస్థలు ఉంటాయి.

**ద్రవ్యరాశి సమీకరణాలు**

| ఆర్థికవేత్త | సమీకరణాలు |
|---|---|
| ఫిషర్ | MV = PT |
| పిగూ | M = PKR |
| మార్షల్ | M = PKY |
| రాబర్ట్‌సన్ | M = PKT |

**నమూనా ప్రశ్నలు**

**1.** ఆర్‌బీఐని ఎప్పుడు స్థాపించారు?

1) 1934 2) 1935 3) 1949 4) 1954

**2.** కిందివాటిలో 1964లో ఏర్పాటైన సంస్థ ఏది?

1) ఆర్‌బీఐ 2) ఎస్‌బీఐ 3) యూటీఐ 4) ఏదీకాదు

**3.** ఐడీబీఐని ఏర్పాటు చేసిన సంవత్సరం?

1) 1961 2) 1962 3) 1964 4) 1970

**4.** నాబార్డ్ ఏర్పాటుకు సహకరించిన సంస్థ?

1) ఐఎంఎఫ్ 2) జేడీబీ 3) ఏడీబీ 4) ఆర్‌బీఐ

**5.** చిన్న పరిశ్రమల రంగంలో శిఖరాగ్ర సంస్థ ఏది?

1) ఆర్‌బీఐ 2) సిడ్బీ 3) ఆర్‌ఆర్‌బీస్ 4) ఐఎఫ్‌సీఐ

**6.** నేషనల్ హౌసింగ్ బ్యాంక్‌ను ఎప్పుడు స్థాపించారు?

1) 1966 2) 1955 3) 1977 4) 1988

**7.** భారత్‌లో పారిశ్రామిక విత్త శిఖరాగ్ర సంస్థ ఏది?

1) ఐసీఐసీఐ 2) ఐఎఫ్‌సీఐ 3) ఐడీబీఐ 4) ఆర్‌బీఐ

**8.** ముద్ర (MUDRA)ను విస్తరించండి.

1) మైక్రో యూనిట్స్ డెవలపింగ్ ఇన్ రూరల్ ఏరియాస్
2) మైక్రో యూనిట్స్ డెవలప్‌మెంట్ & రీఫైనాన్స్ ఏజెన్సీ
3) మైక్రో అర్బన్ డెవలప్‌మెంట్ & రీఫైనాన్స్ ఏజెన్సీ
4) ఏదీకాదు

**9.** రీజనల్ రూరల్ బ్యాంకులను ఎప్పుడు స్థాపించారు?

1) 1965 2) 1975 3) 1985 4) 1995

**10.** ఎల్ఐసీని ఏర్పాటు చేసిన సంవత్సరం?

1) 1956 2) 1965 3) 1982 4) 1961

**11.** సెయిల్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1971 2) 1984 3) 1994 4) 1954

**12.** ఓఎన్‌జీసీ ఎక్కడ ఏర్పాటైంది?

1) డెహ్రాడూన్ 2) దిల్లీ 3) ఝార్ఖండ్ 4) హైదరాబాద్

**13.** ఆదాయ పన్నును తొలిసారిగా ఎప్పుడు ప్రవేశపెట్టారు?

1) 1860 2) 1960 3) 1940 4) 1890

**14.** సేవాపన్నును ప్రారంభించిన సంవత్సరం ......

1) 1994 – 95 2) 1965 – 66 3) 1996 – 97 4) 1957 – 58

**15.** ఎన్‌టీపీసీని ఎప్పుడు ప్రారంభించారు?

1) 1965 2) 1975 3) 1941 4) 1869

**16.** కిందివాటిలో మహారత్న కంపెనీ హోదా లేని దాన్ని గుర్తించండి.

1) ఎన్‌టీపీసీ 2) ఓఎన్‌జీసీ 3) గెయిల్ 4) రిలయన్స్

**17.** డిమాండ్ చేసినప్పుడు చెల్లించాల్సిన బిల్లులు దేనికి సంబంధించినవి?

1) వ్యాపారం 2) కాలపరిమితి 3) డిమాండ్ 4) ఏదీకాదు

**18.** ముద్రా బ్యాంక్‌ను ఎప్పుడు స్థాపించారు?

1) 2014 – 15 2) 2011 – 12 3) 2015 – 16 4) ఏదీకాదు

**19.** భారత్‌లో నాణేల ముద్రణ కేంద్రాలు ఎక్కడ ఉన్నాయి?

1) ముంబయి 2) కోల్‌కతా 3) హైదరాబాద్ 4) పైవన్నీ

**20.** కనీస ప్రత్యామ్నాయ పన్ను (MAT) ప్రారంభమైన సంవత్సరం?

1) 1991 – 92 2) 1994 – 95 3) 1996 – 97 4) 1997 – 98

**21.** సిడ్బీని ఎప్పుడు స్థాపించారు?

1)1990 2) 1991 3) 1994 4) 1996

**22.** ఎగుమతులు, దిగుమతుల వ్యవహారాలకు సంబంధించిన శిఖరాగ్ర సంస్థ ఏది?

1) ఎన్‌హెచ్‌బీ 2) ఆర్‌ఆర్‌బీ 3) ఐఎంఎఫ్ 4) ఎగ్జిమ్ బ్యాంక్

**23.** ఐడీబీఐ ఏ రంగానికి సంబంధించిన రుణాలను అందిస్తుంది?

1) గృహ నిర్మాణం 2) ఎగుమతులు 3) ద్రవ్య 4) పరిశ్రమలు

**24.** ఎస్‌బీఐని స్థాపించిన సంవత్సరం?

1) 1955 2) 1966 3) 1977 4) 1944

**25.** నాబార్డ్ ఏ రంగం అభివృద్ధికి కృషి చేస్తుంది?

1) గృహ నిర్మాణం 2) వ్యాపారం 3) పరిశ్రమలు 4) గ్రామీణాభివృద్ధి

**26.** ఇండియన్ సెక్యూరిటీ ప్రెస్ ఎక్కడ ఉంది?

1) నాసిక్ 2) చత్తీస్‌గఢ్ 3) సిమ్లా 4) ఏదీకాదు

**జవాబులు**

1-2; 2-3; 3-3; 4-4; 5-2; 6-4; 7-3; 8-2; 9-2; 10-1; 11-4; 12-1; 13-1; 14-1; 15-2; 16-4; 17-3; 18-3; 19-4; 20-3; 21-1; 22-4; 23-4; 24-1; 25-4; 26-1.

**రచయిత: దాసరి రాజేందర్**